కర్నూలు | నంద్యాల
వార్త
8 మే , 2024 బుధవారం పేజీలు 4

## కర్నూలులో మాదిగలందరు.. టీజీ భరత్‌ను గెలిపించాలి

**- ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ**

**కర్నూలు న్యూసిటి, మే 7, ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ జాతీయస్థాయిలో విస్తరించేందుకు సంపూర్ణ సహకారం అందించిన టీజీ కుటుంబం రుణం తీర్చుకునే సమయం వచ్చిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్‌ను ఆయన కార్యాలయంలో మందకృష్ణ మాదిగ కలిసి మాట్లాడారు. ఎన్నికల్లో కూటమి గెలుపుకోసం కృషిచేస్తామని చెప్పారు. అనంతరం మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్‌పోరాట సమితి..టిడిపి, జనసేన, బిజెపి కూటమిని బలపరుస్తుందన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం మొదలుపెట్టిన రోజుల్లో ఉద్యమాన్ని ముందుకు నడిపించేందుకు సీనియర్



నాయకుడు మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ మరిచిపోలేని సహకారం అందించారని ఆయన చెప్పారు. ఎమ్మార్పీఎస్ అంటే ఇప్పుడు దేశవ్యాప్తంగా అందరికి తెలుసన్నారు. అయితే ఎమ్మార్పీఎస్ పేరు ఏవరికి తెలియని సమయంలోనే ఆయన పెద్దన్నలా ముందుండి సహకరించారని కొనియాడారు. ఎమ్మార్పీఎస్ వచ్చాకనే మాదిగలు తలెత్తుకొని తిరుగుతున్నారని కులం పేరు ధైర్యంగా చెప్పుకుంటున్నారని చెప్పారు. ఎమ్మార్పీఎస్ ఎదుగుదలలో టీజీ వెంకటేష్ పాత్ర కీలకం అన్నారు. ఆయన వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన టీజీ భరత్‌ను గెలిపించేందుకు మాదిగలు సంపూర్ణ మద్దతు ప్రకటించాలన్నారు. టీజీ కుటుంబం రుణం తీర్చుకునేందుకు ఇదే సరైన సమయం అన్నారు. కర్నూలు నియోజకవర్గంలోని మాదిగలు ఏ పార్టీలో ఉన్నప్పటికి ఓటు మాత్రం టీజీ భరత్‌కే వేయాలని ఆయన కోరారు. టీజీ భరత్‌ను అఖండ మెజార్టీతో గెలిపించేందుక మాదిగలు, ఉప కులాలు, నిద్రహారాలు మాని కష్టపడాలని ఆయన పిలుపునిచ్చారు.

## చివరి రోజు పోస్టల్ బ్యాలెట్‌ను.. వినియెగించుకోండి

**ఇప్పటి వరకు 12694 మంది ఓటుహక్కు.. వినియోగించుకున్నారు**



**నంద్యాల, మే 7,ప్రభాతవార్తప్రతినిధి** చివరి రోజు పోస్టల్ బ్యాలెట్ అవకాశమును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టరు ఎన్నికల అదికారి కె.శ్రీనివాసులు చెప్పారు. మంగళ వారము సాయంత్రము అయన మాట్లాడుతూ రెండో జోజు 6958 మంద ఇపోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించకున్నారని చెప్పారు. జిల్లాలోని 6నియోజక వర్గాల్లో మంగలవారము రాత్రి 7గంటల వరకు నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ లో అత్యవసర సర్వీసులకు చెందిన ఉద్యోగులు 6958 మంది వినియోగించకున్నారని చెప్పారు. సోమ, మంగళవారాల్లో 12694మంది (76.4శాతము)మంది అత్యవసర సర్వీసులు ఎన్నికల విదుల్లో ఉన్న ఉదో్యగులు ఓటుహక్కు వినియోగించుకున్నారు. అళ్లగడ్డ నియోజక వర్గంలో 1818మంది ఓటర్లు శ్రీశైలం నియోజక వర్గంలో 1491 మంది ఓటర్లు నందికోట్కూరు నియోజక వర్గంలో 2056 మంది ఓటర్లు డోన్ నియోజక వర్గంలో 2209 మంది ఓటర్లు నంద్యాల్లో 3068 మంది ఓటర్లు బనగానపల్లె నియోజక వర్గంలో 2052 మంది ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ఓటుహక్కును వినియోగించుకున్నారని కలెక్టరు చెప్పారు ఎన్నికల విదుల్లో పాల్గొంటున్న ఉదో్యగుల సౌలభ్యము కోసం ఎక్కడైతే శిక్షణ ఇచ్చామో అయా ప్రాంతాల్లోనే ఓటు హక్కు వేసుకునే అవకాశము కల్పించామని కలెక్టరు చెప్పారు. ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే మన జిల్లో ఉన్నవాల్లు ఏ నియోజక వర్గంలో ఓటు ఉంటే అయా రిటన్నింగ్ అదికారి కార్యాలయానికి వెల్లి ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. ఇతర జిల్లాల్లో ఓటు ఉన్న వాల్లు మన జిల్లాఓ ఎక్కడైతే పని చేస్తు ఫార్మం 12డి ఇచ్చిన రిటర్నింగ్ అదికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు.

# గెలుపు నాది... ఓటమి పార్టీది..!

- కర్నూలు ఎంపీ అభ్యర్థుల వింత వైఖరి
- ప్రచారంలో నిర్లక్ష్యమంటూ విమర్శలు
- ప్రచారాన్ని బట్టి గెలుపు ఓటములు
- ఎమ్మెల్యే అభ్యర్థుల వ్యతిరేకతే కారణమా..?
- విజయావకాశాలతో సంబంధం లేకుండా దూసుకుపోతున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి



• వివరాలు 2లో



గెలిచామంటే మా కష్టం, మా గొప్పతనం.. ఓటమికి మాత్రం పార్టీదే బాధ్యత.. పార్టీ వైఫల్యం, అధినాయకత్వ లోపం.. అనే తీరుగా కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థుల ప్రచారం ఉందని చర్చ జరుగుతుంది. ఏడు పదుల వయసు పైపడ్డ చంద్రబాబు నాయుడు మండుటెండలను సైతం లెక్కచేయకుండా రాత్రి పగలు కష్టపడి ప్రచారం చేస్తున్నాడు. ఇక అధికార పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పటిష్టమైన క్యాడర్, బలమైన ద్వితీయ శ్రేణి నాయకత్వం ఉన్నా తానే స్వయంగా రంగంలోకి దిగి ఊరూరా యాత్రలు, ప్రచారం పేరుతో కష్టపడుతున్నారు. అధినేతలు కష్టపడుతుంటే కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఎంపీ అభ్యర్థులు మాత్రం నామమాత్రపు ప్రచారంతో 'మమ' అనిపిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. అధికార వైఎస్ఆర్సిపి అభ్యర్థికి తన గెలుపుపై నమ్మకం లేక వెనకడుగు వేస్తున్నారని కొందరు అనుకుంటున్నారు. టీడీపీ అభ్యర్థికి పార్టీ గెలుస్తుందనే నమ్మకం లేక వెనకడుగు వేస్తున్నారని మరికొందరు అంటున్నారు. ఇద్దరు అభ్యర్థులు గెలుపు ఓటుకులపై ధీమా లేక ఖర్చుకు వెనకాడుతూ... గెలిచామంటే మా కష్టమని.. ఓడామంటే పార్టీ వైఫల్యమనే రీతిలో ముందుకు సాగుతున్నారని చర్చ జరుగుతుంది. అయితే గెలుపు ఓటములతో సంబంధం లేకుండా కాంగ్రెస్ అభ్యర్థి రామ పుల్లయ్య యాదవ్ సిన్సియర్‌గా ప్రచారం చేస్తున్నాడని అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఆయనకు ప్రధాన పార్టీల నుంచి సీటు వచ్చి ఉంటే నూటికి నూరుపాళ్ళు ఎంపీ అయ్యే వాడని జనం అంటున్నారు. ఏది ఏమైనా కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన పార్టీల అభ్యర్థులు నిర్లక్ష్యం, ఆయా పార్టీలకు నష్టం కలిగిస్తుందని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు.

*కర్నూలు , ప్రభాతవార్త :*

## అభివృద్ధి జరగాలంటే ఎన్డియే కూటమి.. సంకీర్ణ ప్రభుత్వం రావాల్సిందే

**కర్నూలు విద్య, మే 7, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి జరగాలంటే ఎన్డీయే కూటమి సంకీర్ణ ప్రభుత్వం రావాల్సిందేనని ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర అన్నారు. మంగళవారం అనంతపురం జిల్లా ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లిలో ధర్మవరం అసెంబ్లీ అభ్యర్థి సత్యకుమార్ యాదవ్‌తో కలిసి ప్రచారం చేశారు. ఈసందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గం కమలం గుర్తుపై నిలబడ్డ సత్యకుమార్ యాదవ్‌కు ఓటుతో మనం సహకారం అందిస్తే జాతీయస్థాయిలో ధర్మవరంకు మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ఎన్డీయే కూటమి అభ్యర్థి గెలిస్తే మహిళలకు ఉచిత బసు ప్రయాణం, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15000లు, ప్రతి మహిళకు రూ.1500 ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీనాయుడు, ట్రెజరర్ లోకేశ్వరయ్యలు పాల్గొన్నారు.



## ఊపందుకున్న.. రాజకీయ ప్రచారహోరు..!

**- రాజకీయ నాయకుల కుటుంబ సభ్యుల పాట్లు**

**సార్వత్రిక ఎన్నికలకు కేవలం 6 రోజుల్లో మాత్రమే ఉండడంతో రాజకీయ పార్టీల ప్రచారహోరు ఊపందుకుంది. వర్షాకాలం రైతులు అదునుచూసి పంటలు వేసేందుకు కుటుంబ సభ్యులంతా కలిసి ఎలా కష్టపడతారో రాజకీయ నాయకుల కుటుంబ సభ్యులు సైతం మండుటెండను లెక్కచేయకుండా మారుమూల గ్రామాలను వదలకుండా ప్రచారం కొనసాగిస్తున్నారు.**



**బేతరంచెర్ల, మే 7, ప్రభాతవార్త:** ఎన్నికల నగరా మోగిన నాటి నుండి అభ్యర్థుత్వాల ఖరారు తరువాత నామినేషన్ల ప్రక్రియ అంటూ ప్రచారాన్ని అంతంతమాత్రంగా కొనసాగించిన రాజకీయ పార్టీలు ఇక సమయం సమీపిస్తుండడంతో పోలింగ్ తేదికన్నా ముందు ముగిసే ప్రచారపర్వం ముగింపులోగ ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులతో పాటు వారి కుటుంబ సభ్యులు రక్తసంబంధికులు ఇతర సమీప బంధువులు మండుటెండలను సైతం లెక్కచేయకుండా ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్నారు. వ్యవసాయమే ప్రధాన వృత్తిగా భావించే రైతులు వర్షాకాలం వచ్చిందంటే అదను చూసి పంటలు విత్తుకునేందుకు కుటుంబ సభ్యులతో పాటు పాఠశాలలకు వెళ్లే పిల్లలను సైతం వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యేలా చుస్తుంటారు. అలాగే రాజకీయ నాయకులు ఐదేళ్ళకు ఒకసారి వచ్చే ఎన్నికల్లో తాము విజయం సాధించేందుకు ఎక్కడెక్కడో ఉన్న తమ కుటుంబ సభ్యులను వారి వారి బరిలో నిలిచిన నియోజకవర్గాల్లో జరిగే ఎన్నికల ప్రచారంలో నిమగ్నం చేయడం జరుగుతుంది. వారంరోజుల క్రితం అంతగా ప్రచారానికి ప్రాధాన్యత ఇవ్వని రాజకీయ పార్టీలు ప్రచార పర్వానికి ముగింపు సమయం దగ్గరపడుతుండడంతో ఎక్కడెక్కడో ఉన్న కుటుంబ సభ్యులతో పాటు బంధువులను ప్రచారంలోకి దింపడంతో వీధి వీధినా, గ్రామ గ్రామాన రాజకీయ ప్రచారం హోరేత్తిస్తుంది. వీటితో పాటు ఎన్నికల తాయిలాలను ఓటర్లకు చేరవేసేందుకు రాజకీయ పార్టీలు ఓటరు స్లిప్‌లతో పాటు నగదు కోసం ప్రత్యేక టోక్నను కొన్నిపార్టీలు అందజేస్తున్నాయి. మరికొన్ని పార్టీలు ఓటర్లకు అవసరమైన వస్తువులను చేరవేసేందుకు ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అయితే గతం కన్నా ఓటర్లలో చైతన్యం పెరగడంతో ఏవరు ఎన్ని తాయిళాలు ఇచ్చినా ఎన్నిమార్లు కుటుంబ సభ్యులతో కూడగట్టుకొని ప్రచారం నిర్వహించినా ఓటరు తీర్పు ఎలా ఉంటుందోనన్న అందోళనలో అభ్యర్థులున్నారు. దీనికి తోడు ఎన్నికలై 20 రోజులకు ఫలితాలు వెలువడనుండడంతో ఈసారి దాదాపు రెండు నెలల పాటు అభ్యర్థులకు అందోళన తప్పకపోవచ్చు. ఏది ఏమైనా ఓటరన్న తీర్పుకోసం అభ్యర్థులు వారికున్న అన్ని అవకాశాలను సర్వశక్తులను ఒడ్డుతున్నారు. ఓటరు తీర్పు జూన్ 4వ తేది వరకు వేచిచూడాల్సిందే.

## బనగానపల్లె పట్టణంలో.. టీడీపీ వైసీపీ వర్గీయుల మధ్య ఘర్షణ



**బనగానపల్లె,మే7,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని రంగరాజుపేట కూరగాయల మార్కెట్ వద్ద బనగానపల్లె వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కాటసాని రామిరెడ్డి గెలుపు కొరకు ఎమ్మెల్యే సతీమణి కాటసాని జయమ్మ, కోడలు కాటసాని మేధాశ్రీరెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. అలాగే బనగానపల్లె టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్‌రెడ్డి గెలుపు కొరకు ఆయన సతీమణి బీసీ ఇందిరారెడ్డి ఇదే సమయంలో కూరగాయల మార్కెట్ వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నేపథ్యంతో ఒకరికి ఒకరు ఎదురుపడ్డారు. దీంతో ఒక్కసారిగా టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. తెలుగుదేశం పార్టీ వర్గాలు, వైసీపీ వర్గాల వారు కర్రలు, రాళ్లతో ఒకరి పై ఒకరు దాడి చేసుకోవడం జరిగింది. దీంతో పోలీసులు పరిస్థితిని గమనించి రెండు వర్గాల వారిని చెదరగొట్టి పరిస్థితిని అదుపు చేశారు. వైసీపీ వర్గాల వారికి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన పై టీడీపీకి చెందిన 15 మంది పై అలాగే వైసీపీ వర్గాలకు చెందిన 15 మంది పై కేసు నమోదు చేయడంతోపాటు పోలీసుల విధులకు ఆటంకం కలిగించినందుకు ఇరువర్గాల పై అదనంగా మరో కేసు నమోదు చేసినట్లు బనగానపల్లె సీఐ గంటా సుబ్బారావు తెలిపారు.





## నవరత్నాలతో మోసగించిన జగన్‌ను ఇంటికి సాగనంపండి

**- టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి**

**కర్నూలు న్యూసిటి, మే 7, ప్రభాతవార్త:** 2019 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు నవరత్నాలంటూ, ఒక్క అవకాశం ఇవ్వండి అంటూ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మోసపూరిత వాగ్దాలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రజలను నవ మోసాలతో ముంచేసిన జగన్‌మోహన్‌రెడ్డిని ఇంటికి సాగనంపి తెలుగుదేశం పార్టీని గెలిపించి చంద్రబాబుకు పట్టం కట్టాలని కర్నూలు పార్లమెంటు అధ్యక్షులు పి తిక్కారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్సీ, కర్నూలు పార్లమెంటు ఎన్నికల కో-ఆర్డినేటర్ బిటి నాయుడు, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి అకేపోగు ప్రభాకర్‌లతో కలిసి జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత యువతకు ఎలాంటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక వలసకూలీలుగా మారిపోయారని, జగన్ అనుసరించిన రైతు వ్యతిరేక విధానల వల్ల, ముందు చూపులేని కారణంగా రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. జిల్లాలోని పశ్చిమ ప్రాంతానికి అవసరమైనటువంటి వేదవతి, గుండ్రేవుల, ఆర్డీఎస్, ఎల్ఎల్‌సి వంటి వాటిని నిర్వీర్యం చేసి రైతులకు



సాగునీరు, ప్రజలకు తాగునీరు లేకుండా చేసినందుకు మీకు ఓట్లు వేయాలా అని వారు జగన్‌ను ప్రశ్నించారు. రాష్ట్రంలో పొలవరం కానీ, అమరావతి గురించి కానీ జగన్ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కర్నూలుకు న్యాయ రాజధాని అన్నారు. ఎక్కడుందో చెప్పాలన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడేందుకు డబ్బు, మద్యం, రౌడీలను సిద్ధం చేసుకున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండి వైసీపీ నాయకుల కుట్రలను ధీటుగా ఎదుర్కొని ప్రతిఒక్కరు మీ అమూల్యమైన ఓట్లను పార్లమెంటుకు, అసెంబ్లీకి రెండు కూడ తెలుగుదేశం అభ్యర్థుల సైకిల్ గుర్తుకు వేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును చేసుకుంటే జిల్లాలోని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కే నాగేంద్రకుమార్, ఎల్‌వి ప్రసాద్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలోచించి అడుగేయండి..!

**: తెదేపాతోనే అభివృద్ధి సాధ్యం : మాండ్ర**

**మిడుతూరులో మంగళవారం రాత్రి గాలి, వాన ఉరుములు, మెరుపులు వడగండ్ల వానతో మాండ్ర శివానందరెడ్డి ప్రచారం కొనసాగింది..**

**మిడుతూరు, మే 7, ప్రభాతవార్త :** రాష్ట్రం అభివృద్ధి కావాలన్నా, యువతకు ఉపాధి కావాలన్నా, రైతుకు అండగా నిలబడాలన్నా, మహిళలు ఆర్థిక స్వావలంభన సాధించాలన్నా ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, ప్రజలు ఆలోచించి అడుగేసి వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించుకోవాలని నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మండలంలోని అలగ నూరు, సుంకేసుల, మిడుతూరు గ్రామాల్లో సోమవారం మాండ్ర ఆధ్వర్యంలో మండల నాయకులు పర్యటించారు. మిడుతూరులో తెదేపా మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మాండ్రకు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న సమయంలో రాష్ట్రం నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోనే అభివృద్ధి చెందిందన్నారు. హైదరాబాద్ హైటెక్ సిటీగా తయారై ప్రపంచంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందన్నారు. అందుకు కృషి చేసింది చంద్రబాబు నాయుడేనన్నారు. రాష్ట్ర విభజన అనంతరం మన రాష్ట్రంలో కూడా అలాంటి రాజధానినే నిర్మించాలనే తలంపుతో అమరావతి ప్రాంతాన్ని చంద్రబాబునాయుడు రాజధానిగా అభివృద్ధి చేసేందుకు కంకణం కట్టుకుంటే గత ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాజధానిని నిర్వీర్యం చేశారన్నారు. ఎక్కడా లేని విధంగా మూడు రాజధానులు నిర్మిస్తామని చెప్పి, ఇప్పటి వరకు ఒక్కచోట కూడా రాజధాని ఏర్పాటు చేయలేదన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా రికార్డు సృష్టించారన్నారు. మద్య నిషేధం చేస్తామని అధికారంలోకి వచ్చి నాసిరకం మద్యంను తయారు చేయించి మరీ ప్రజలను దోపిడీ చేయడమేగాక వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. సంక్షేమం



పేరుతో వైసీపీ ప్రభుత్వం బటన్ నొక్కి వేస్తున్న నగదు ఎవరికి పడుతుందో, ఎవరికి పడడం లేదో వారికే తెలియదన్నారు. గ్రామాల్లో చాలా మంది ఒకే అర్హత గల కుటుంబాలున్నా ఒక కుటుంబానికి సంక్షేమం అందితే పది కుటుంబాలకు అందడం లేదన్నారు. ఇబ్బడిముబ్బడిగా స్థాయికి మించి అప్పులు చేయడంతో నేడు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, కాతా రామచంద్రారెడ్డి, వంగాల శివరామిరెడ్డి, తువ్వా భగీరథరెడ్డి, బన్నూరు శ్రీనివాసరెడ్డి, శేషిరెడ్డి, సుధాకర్, భూపాల్‌రెడ్డి, కాతా మోహన్‌రెడ్డి, కాతా విష్ణువర్ధన్‌రెడ్డి, రవీంద్ర, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గెలుపు నాది... ఓటమి పార్టీది..!

**(మొదటి పేజీ తరువాయి ) :**

ప్రస్తుత ఎన్నికల విషయాని కొస్తే వైఎస్ఆర్సిపి, టిడిపిల మధ్య పోటీ నువ్వా.. నేనా అనే స్థాయిలో ఉంది. ఏ పార్టీ అధికారంలోకి వస్తుందో కచ్చితంగా చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్క సీటు కూడా చాలా ప్రాముఖ్యత సంతరించుకుంది. ఎంపీ స్థానాలకు సంబంధించి కేంద్రంలో మోడీ టార్గెట్ 400 స్థానాలు, అయితే ముస్లిం రిజర్వేషన్ అంశం దక్షిణ భారతంలో కూటమికి ఇబ్బంది కలిగిస్తుందనే వాదన ఉంది. ఈ నేపథ్యంలో ప్రతి ఎంపీ స్థానం కీలకమే. ఒక స్థానమే కదా.. అనుకునే పరిస్థితి లేదు. ఇలాంటి పరిస్థితుల్లో కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో పోటీ రసవత్తరంగా మారింది. అంచనాల పరంగా తీసుకుంటే వైఎస్ఆర్సిపి పార్టీకి కురవ సామాజిక వర్గం దాదాపుగా దూరమైందని చెప్పవచ్చు. ఇక గుమ్మనూరు జయరాం కారణంగా కొన్నిచోట్ల బీసీలలో వ్యతిరేఖత కనిపిస్తుంది. కొన్ని చోట్ల ప్రత్యర్థి పార్టీ బలంగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో వైఎస్ఆర్సిపి మరింత పకడ్బందీగా ప్రచారం చేస్తూ... పెద్ద ఎత్తున సమీకరణలు చేసుకుంటే తప్ప గెలుపొందే అవకాశాలు లేవు. ఇలాంటి పరిస్థితులలో ఎంపీ అభ్యర్థి ప్రచారంలో పెద్దగా కన్పించడం లేదని చర్చ జరుగుతుంది. ఏది ఏమైనా వైయస్సార్సీపి అభ్యర్థి ప్రచారంలో వెనుకబడ్డారని రాజకీయ నాయకులు భావిస్తున్నారు. ఇదే క్రమంలో టిడిపి అభ్యర్థి విజయంపై కూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కురువ సామాజిక వర్గానికి చెందిన బస్తిపాటి నాగరాజు టిడిపి కూటమి ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్నాడు. యాదవ సామాజిక వర్గం నుంచి రాంపుల్ల యాదవ్ కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్నాడు. దీంతో యాదవ సామాజిక వర్గం సంబంధించిన ఓట్లు టిడిపికి దూరమయ్యే అవకాశాలు లేకపోలేదు. అదే క్రమంలో కూటమి తీసుకున్న ముస్లిం రిజర్వేషన్ల అంశం టిడిపికి భారం కానుంది. ఇక కొన్ని చోట్ల ఎమ్మెల్యే అభ్యర్థులకు ఎంపీ అభ్యర్థికి సఖ్యత లేదనే వాదన ఉంది. ఇలాంటి నేపథ్యంలో టిడిపి ప్రచారంలో మరింత దూకుడు పెంచి ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేని పక్షంలో ఆ పార్టీకి కూడా విజయం అందని ద్రాక్షనే అవుతుందని రాజకీయ నాయకులు చెబుతున్నారు. ఎంపీ అభ్యర్థులు అసెంబ్లీ అభ్యర్థులపై ఆధారపడ్డారని... ఎటు ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రచారం చేస్తున్నారు.. వారే ఎంపీ అభ్యర్థి ఓటును కూడా అడుగుతారులే.. అనే కోణంలో ప్రచారం పట్ల పెద్దగా ఆసక్తి చూపడం లేదని విమర్శలున్నాయి. అయితే ఇరువురు అభ్యర్థులకు వారి వారి పార్టీల అసెంబ్లీ అభ్యర్థులలో కొంత వ్యతిరేకత ఉంది. దీంతో కొన్ని నియోజకవర్గాలలో ఎంపీ అభ్యర్థి ఉంటే తప్ప ఎంపీ అభ్యర్థి ఓటు గురించి ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రస్తావించడం లేదు. దీంతో చాలాచోట్ల ఎమ్మెల్యే అభ్యర్థులకు వచ్చిన ఓట్లు ఎంపీ అభ్యర్థి అభ్యర్థికి వచ్చే అవకాశం లేదు. ఏది ఏమైనా కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అభ్యర్థుల ఎంపిక విషయంలో రెండు ప్రధాన పార్టీలు విఫలమయ్యాయని పరిశీలకులు భావిస్తున్నారు. కాగా ఎవరు గెలిచినా అందుకు కారణం పార్టీ గొప్పనతం తప్ప అభ్యర్థి కష్టం లేదని రాజకీయపరిశీలకులు చెబుతున్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులను ఓటుకు.. నోటుతో.. ప్రభావితం చేస్తున్న నాయకులు

**: పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌పై ఉద్యోగులతో రహస్య మంతనాలు**

**: నియోజకవర్గంలో 2700ల మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఓటింగ్**

**: ఓటును అమ్ముకొని ఉద్యోగులు**

**: కొన్నసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్**

**: ప్రభుత్వ ఉద్యోగులు ఏ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇస్తారు..!**

**ఆత్మకూరు మే7,ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలచే ఎన్నుకోబడిన నాయకుడిని అసెంబ్లీలో అడుగు పెట్టేందుకు అన్ని సామాజిక వర్గాల ప్రజలు తమ ఓటు ద్వారా నిరూపించుకోవడం జరుగుతుంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ ఉదో ్యగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వేసేందుకు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో ప్రభుత్వ ఉదో ్యగులను ఓటుకు నోటుతో ప్రభావితం చేస్తున్న వైసిపి నేతల మాటలు చూస్తే చెప్పలేని విదంగా ఉన్నాయని చెప్పవచ్చు. అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగులను నానా ఇబ్బందులకు గురి చేసిన పార్టీని మేము ఆశీర్వదించలేమని కొంత మంది ఉదో ్యగులు చర్చించుకుంటున్నప్పటికి మరి కొంత మంది ప్రభుత్వ ఉదో ్యగులు తమ ఓటును అమ్ముకోలేమని బహిరంగంగానే చెబుతున్నారు. మొత్త ం 2700మందికి పైగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విదానంలో పాల్గొనున్నారు. ఈసారి జరగబోయో ఎన్నికల్లో ప్రభుత్వ ఉద్యోగులు శ్రీశైలం నియోజకవర్గంలో ఏ పార్టీ అభ్యర్థిని ఆశీర్వదిస్తారో అనే చర్చ జోరుగా కొనసాగుతుంది. మరో వైపు వైసిపి నేతలు ప్రభుత్వ ఉద్యోగులను ఓటుకు నోటుతో ప్రభావితం చేసేందుకు రహస్య మంతనాలు కొనసాగిస్తున్నట్లు మరో సమాచారం. ఏదిఏమైన్నప్పటికి ప్రభుత్వ ఉద్యోగులో పోస్టల్ బ్యాలెట్ ఓటు తీరు మారిందని నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డిని అత్యధిక మెజార్టీతో ప్రభుత్వ ఉద్యోగులు గెలిపిస్తున్నట్లు మరో సమాచారం. పోస్టల్ బ్యాలెట్ ఉదో ్యగుల ఓటింగ్ కొనసాగుతునే ఉంది.

# నిజాలు తెలుసుకుని మాట్లాడండి పార్థసారథి

**ఆదోని,మే 7,ప్రభాతవార్త**

ఎన్‌డిఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పార్థసారథి నిజాలు తెలుసుకుని మాట్లాడాలని పెద్దహరివాణం గ్రామ వైసిపి సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ హెచ్ రాఘవేంద్ర ఆచార్,వైసిపి నాయకులు వీరేష్,గర్జప్పలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దహరివాణం గ్రామంలో స్థానిక రాఘవేంద్ర ఆచార్ స్వగృహంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం గ్రామంలో పర్యటించిన డాక్టర్ పార్థసారథి వాస్తవాలు తెలియకుండ అవాస్తవాలు మాట్లాడుతూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో మీరు గ్రామంలో స్థిరమైన అభివృద్ధి పనులు చూపించేందుకు కూటమి నాయకులు సిద్ధంగా ఉన్నారని వైసిపి నాయకులు సవాల్ విసిరారని వైసిపి ప్రభుత్వంలో రూ.80కోట్లతో అభివృద్ధి చేసిన పనులు మేము చూపించేందుకు సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి హయాంలో ప్రభుత్వ ఆసుపత్రి మంజూరు అయితే స్థలాన్ని ఇవ్వడానికి గ్రామస్తులు ఎవరు ముందుకు రాకపోవడంతో మా కుటుంబం ముందుకు వచ్చి స్థలం ఇచ్చిందని, మిగతా తొమ్మిదిన్నర ఎకరాల పొలాన్ని మేము అమ్ముకుంటే ఆసుపత్రి స్థలాన్ని అమ్ముకున్నారని అవాస్తవ ప్రచారాలు చేయడం సిగ్గుచేటని రాఘవేంద్ర ఆచారి అన్నారు. మరో మాట మాట్లాడుతూ ఇనాం భూములు అమ్ముకున్నారని ప్రజలకు చెప్పే ప్రయత్నం చేసిన డాక్టర్ పార్థసారథి నేడు తహశీల్దార్ కార్యాలయానికి వస్తే ఇనాం భూములు ఎంత ఉంది,ఏం కథ అన్నది నిక్కచ్చిగా విషయాలు చూపిస్తామన్నారు. గ్రామానికి సేవ చేసే కుటుంబంపై విమర్శలు చేస్తే నువ్వు అధోగతి పాలవుతారని అన్నారు. స్థానికంగా గ్రామాల్లో ఉన్న టిడిపి నాయకులు గతంలో గ్రామ సర్పంచ్‌గా, జడ్‌పిటిసిగా,మార్కెట్‌యార్డు చైర్మన్‌గా ఉన్న హయాంలో గ్రామంలో ఏవైన స్థిరమైన పనులు చేసిన ఘనత ఉందా అని ప్రశ్నించారు. ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో రూ.80కోట్లతో గ్రామంలో అభివృద్ధి పనులతో పాటు సచివాలయాలు,రైతుభరోసా కేంద్రాలు,డ్రైనేజీలు,సిసి రోడ్లు,ప్రభుత్వ ఆసుపత్రి,నాడు-నేడు కింద ప్రభుత్వ స్కూళ్లలో రూపురేకలు మార్చిన ఘనత ఒక్క వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మహాయోగి లక్ష్మమ్మ తూము ఏర్పాటు సంతెకూడ్లూరు గ్రామం వద్ద ఎస్ఎస్ ట్యాంకు నిర్మాణం నిర్మించిన ఘనత ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికి దక్కుతుందన్నారు. కులాలు,మతాలు, పార్టీలు చూడకుండ ముఖ్యంగా టిడిపి కార్యకర్త కుటుంబాలు కూడా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఒక్క వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందనన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల కోసం మీ ఇంటి చుట్టూ తిప్పించుకున్న ఘనత మీదైతే ప్రతి ఇంటికి వాలంటీర్ల ద్వారా ఎలాంటి వివక్ష,లంచాలకు తావులేకుండ సంక్షేమ పథకాలు అందించింది వైసిపి ప్రభుత్వమేనన్నారు. ఈ ఎన్నికల్లో కచ్చితంగా ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి నాయకులు బజారప్ప,హనుమంతప్ప,మరిలింగప్ప,లింగారెడ్డి, ఈరప్ప,డబ్బా గాదిలింగ,బండ్ర సిద్దప్ప,డాబా చంద్రరెడ్డి,మల్లిరెడ్డి,హుస్సేనప్ప పాల్గొన్నారు.

# జగనన్న వీరాభిమాని అకాల మరణం



-కుటుంబసభ్యులను పరామర్శించిన పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి,రవిరెడ్డి,రాంమోహన్‌రెడ్డి...

**వెల్దుర్తి,మే7,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణానికి చెందిన జగనన్న వీరాభిమాని,వైకాపా కార్యకర్త యల్లక్రిష్ణ మంగళవారం అనారోగ్యంతో కోలుకోలేక అకాల మరణం చెందాడు.ఇతను మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి వద్ద పనిచేసేవాడు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన ఎక్కడ జరిగిన అక్కడికి వెళ్లి వచ్చేవాడు.వైకాపాపై ఎనలేని అభిమానం పెంచుకున్నాడు.కొద్దిరోజుల క్రితం అనారోగ్యానికి గురై కర్నూలు విశ్వభారతి వైద్యశాలలో చికిత్స పొందుతూ కోలుకోలేక మరణించాడు.ఈ విషయాన్ని బొమ్మన రవిరెడి ్డతో తెలుసుకున్న పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి,వైకాపా యువనాయకులు కంగాటిరాంమోహన్‌రెడ్డి వెల్దుర్తికి చేరుకొని యల్లక్రిష్ణ ఇంటికి వెళ్లి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అతని కుటుంబసభ్యులకు వారు ఓదార్చారు.అన్ని విధాలుగా ఆ కుటుంబానికి అండగా ఉంటామన్నారు.ఇతనికి భార్య ఇద్దరు కుమారులు,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.రవిరెడ్డి వద్ద చాలాకాలంగా పనిచేస్తూ అందరితో మంచిగా మెలిగే వాడైన ఇతను అకాల మరణం చెందడంతో రవిరెడ్డితో పాటు పలువురు వైకాపా నాయకులు తీవ్ర ఆవేదనకు లోనయ్యారు.పరామర్శించిన వారిలో జడ్పీటిసి సుంకన్న,సర్పంచ్ శైలజ, వెంకటనాయుడు, ఆరిఫ్,రాజు,దేవరాజు,డేవిడ్,రహిమాన్ తదితరులు ఉన్నారు.

# IIన జరగాల్సిన జాతీయ లోక్అదాలత్ వాయిదా...

**- జూన్ 29వ తేదీన నిర్వహించేలా చర్యలు**

**- జిల్లా రెండో అదనపు జడ్జి పి.జె.సుధ**

**ఆదోనిలీగల్, మే07, ప్రభాతవార్త;** ఈనెల 11వ తేదీన జరగాల్సిన జాతీయ లోక్అదాలత్‌ను రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలు దృష్ట్యా, ఎండ తీవ్రత వల్ల జూన్ నెల 29వ తేదీకి మార్చినట్లు ఆదోని రెండవ అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ జాతీయ లోక్అదాలత్‌లో రాజీమార్గం ద్వారా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న రాజీ అయ్యే క్రిమినల్ కేసులను, సివిల్ కేసులు, మోటార్ యాక్సిడెంట్ కేసులను పరిష్కరించుకోవాలని కక్షిదారులకు సూచించారు. రాజీయే రాజ మార్గమని, కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని వృథా చేసుకోరాదన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డిని గెలిపించుకుందాం

**: ఆర్యవైశ్య నాయకులు కొప్పరపు రవిప్రసాద్**

**: పట్టణంలో విస్తృతంగా ప్రచార జోరు**

**: బిసిల అభ్యున్నతికి పాటుపడడమే బుడ్డా ఆశయం**

**: శకునాల శివరామకృష్ణ**



**ఆత్మకూరు మే7,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డిని గెలిపించుకునేందుకు నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వెళ్లాలని ఆర్యవైశ్య సీనియర్ నాయకులు కొప్పరపు రవిప్రసాద్, ఇస్కాల రమేష్, కృష్ణగౌడ్, నరహరి బాలయ్య, ఇస్కాల శివ, శకునాల శివరామకృష్ణలు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని 15, 23 వార్డులలో టిడిపి ప్రచారంను కొనసాగించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే శ్రీశైలం నియోజకవర్గంను ఊహించని విదంగా అభివృద్ధి చేయడం టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డితోనే సాద్యమవుతుందని వివరించారు. త్వరలోనే జరగబోయో ఎన్నికల్లో ప్రజలు టిడిపి పార్టీని ఆశీర్వదించి నియోజకవర్గంలో బుడ్డా రాజశేఖరరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునే విదంగా ముందుకు వెళ్లాలని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు భువనేష్, సాయి, బిజెపి సీనియర్ నాయకులు విశ్వనాథం, కుప్పల ఓబులేస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా నుంచి వైకాపాలో చేరిక..



**క్రిష్ణగిరి,మే7,ప్రభాతవార్త :** క్రిష్ణగిరి మండలంలోని ఎరుకలచెరువు గ్రామానికి చెందిన ఎరుకల చెరువు ప్రహ్లద ఆధ్వర్యంలో తెదేపా నాయకులు మంగళవారం పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి,రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో వైకాపాలో చేరారు.వైకాపాలో చేరిన వారిని ఎమ్మెల్యే శ్రీదేవి,ప్రదీప్‌కుమార్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.తెదేపా సీనియర్ నాయకుడు కావాలి క్రిష్ణ,మాజీ సర్పంచ్ నరసింహుడు, కురువశేఖర్, పెద్దనరసింహుడు, కావాలిరాము, మహదేవయ్య,నారాయణ,పెద్దనారాయణ,జటంగి మహేష్,భోజరాజు,గోరంట్ల వెంకటరాముడు, నాగేశ్వరరావు, ఎస్సీకాలనీవాసులు పరుశరాముడు,బండమీద రాజు,బోడెమ్మ ప్రసాద్,భాస్కర్, మహేష్,యోహో.శివ,సుందరరాజు,కప్పటి రామాంజనేయులు తదితరులు వైకాపాలో చేరిన వారిలో ఉనా ్నరు.వైకాపా పార్టీ విధి విధానాలు నచ్చి తెదేపాను వీడి వైకాపాలో చేరినట్లు వారు తెలిపారు.

# గాలివాన బీభత్సవానికి.. విలవిలలాడిన పక్షి జాతి

**: మండలంలో పలు గ్రామాల్లో గాలివాన , వడగండ్ల బీభత్సం.**

**: కొన్ని పక్షులు చనిపోగా..మరి కొన్ని కొన ఊపితో కొట్టుమిట్టాడుతున్న కొంగలు , రామ చిలకలు**





**ఆత్మకూరు మే 7 ప్రభాతవార్త :**

గత రాత్రి శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలో కురిసిన భారీ వర్షానికి సోమవారం తెల్లవారుజామున ఉరుములు మెరుపులతో గాలివాన బీభత్సవానికి పక్షి జాతి భారీ వృక్షాలునేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, 20 అడుగుల దూరంలో ఎగిసిపడిన రేకుల షెడ్లు, రోడ్లకు అడ్డంగా విరిగిపడిన చెట్లు , విద్యుత్ కు అంతరాయం. ఇబ్బంది పడుతున్న పలు గ్రామ ప్రజలు నల్లమల అటవీ సమీపాన ఉన్న గ్రామాలైన నల్లకాల్వ , బాపనంతాపురం , ముష్టెపల్లె, సిద్దపల్లె , పెద్ద అనంతాపురం , ఇలా పలు గ్రామాల్లో తెల్లవారుజామున గాలివాన బీభత్సం సృష్టించింది..

రెండు గంటల పాటు ఏకధాటిగా వడగండ్లతో కూడిన వర్షం కురిసింది. బీభత్సమైన గాలి



వడగండ్ల .. దెబ్బకు పక్షులు ఉక్కిరిబిక్కి అయ్యాయి. కొన్ని పక్షులు చనిపోయాయి.. మరికొన్ని పక్షులు విలవిలా కొట్టుకుంటున్నాయి. కొనఊపిరితో కొట్టుకుంటున్న పక్షులను వీధి కుక్కలు ఎత్తుకొని పోయి తింటుండగా. ముష్టపల్లే గ్రామంలోని పిల్లలు గమనించి బురదలో ఇరుక్కుపోయిన రామచిలుకలను , కొంగలను తీసుకొని వచ్చి ఎండలో ఆరబెట్టి వాటి ప్రాణాలను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. అలాగే పశువులకు వేసుకున్న రేకుల షెడ్లు సుమారు 20 అడుగుల దూరంలో ఎగిసిపడ్డాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపడి విద్యుత్ కు అంతరాయం కలిగింది. అలాగే చెట్లు రోడ్లకు అడ్డంగా విరిగిపడి పడి రాకపోగాలకు అంతరాయం కలిగించాయి

# బ్రహ్మణ సంఘాల నాయకులంతా టిడిపి విజయానికి కృషిచేయండి

**కర్నూలు విద్య, మే 7, ప్రభాతవార్తః** పాణ్యం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గౌరిచరితారెడ్డి విజయం కోసం రాష్ట్రీయ బ్రహ్మణ సంఘటన రాష్ట్ర సహాయ కార్యదర్శి, 29వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎస్కే శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా శ్రీనివాసరావు అధ్వర్యంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, బ్రహ్మణ కారొ ్పరేషన్ మాజీ చైర్మన్ శ్రీయుతులు వేమూరి ఆనంద సూర్య, నగరంలోని 16 అర్బన్ వార్డుల్లో ముఖ్యమైన అర్చక పురోహిత బ్రహ ్మణ నాయకులను కలిసి గౌరు చరితారెడ్డి విజయం కోసం పనిచేయాల్సిందిగా అభ్యర్థించి గౌరు చరితారెడ్డికి మద్దతుగా ప్రచారం చేయడం జరిగింది. కార్యక్రమం అనంతరం నగరంలోని వివిధ బ్రహ్మణ సంఘాలకు సంబంధించిన ముఖ్య నాయకులను కలిసి తెలుగుదేశం పార్టీ విజయానికి కృషిచేయాల్సిందిగా అభ్యర్థించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆర్‌బిఎస్ నాయకులు కే రాఘవేంద్రరావు, నాగభూషణరావు, కె మధుసూధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరైనా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు



**హొళగుంద,మే 7,ప్రభాతవార్త :** రానున్న సాధారణ ఎన్నికల దృష్ట్యా ఎవరైనా మద్యం విక్రయించినా,రవాణా చేసినా అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ పెద్దయ్యానాయుడు హెచ్చరించారు. మంగళవారం హొళగుందలో ఉన్న మద్యం అమ్మకదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అలాగే వీరందరిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఒకవేళ వారు దీనిని అతిక్రమిస్తే ఒక్కొక్కరి నుండి రూ.1లక్ష జరిమానాను ప్రభుత్వానికి జమచేయబడునని తెలిపారు.

# వైసిపి బెదిరింపులకు భయపడకండి అండగా ఉంటాం..!

**దేవనకొండ,మే 7,ప్రభాతవార్త :**

ఆలూరు నియోజకవర్గంలో వైసిపి బెదిరింపులకు టిడిపి కార్యకర్తలు భయపడకండి తాము అండగా ఉంటామని ఆలూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్రగౌడ్,రాష్ట్ర టిడిపి కార్యదర్శి కప్పట్రాళ్ల బొజ్జమ్మ,మాజీ ఎంపిపి రామచంద్రనాయుడులు అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని అలారుదిన్నె,కప్పట్రాళ్ల,జిల్లెడుబుడకల,పల్లెదొడ్డి,కె వెంకటాపురం, బుర్రకుంట, నేలతలమర్రి, తిప్పతలమర్రి, భైరవకుంట,దేవనకొండ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. కప్పట్రాళ్ల గ్రామంలో టిడిపి కార్యకర్తలు,నాయకులు వారికి పూలవర్షం,బాణసంచాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్ల హరిచక్రపాణిరెడ్డి ఎన్నికల ప్యాకేజీ కోసమే వస్తాడని దేవనకొండ మండలంలో జడ్‌పిటిసిగా వెంకటప్పనాయుడుపై ఎన్నికల్లో రిగ్గింగ్ చేసి గెలిచాడని ప్రజాస్వామ్యబద్ధంగా గెలవలేదన్నారు. ఎన్నికల సమయం వచ్చిందంటే ప్యాకేజీ కోసమే వచ్చి గ్రామాల్లో ఫ్యాక్షన్‌కు తెరలేపుతున్నాడని అన్నారు. ఇలాంటి నాయకులను ప్రజలు ఎవ్వరు కూడా నమ్మవద్దన్నారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలతో పేదల అభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యమన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం తప్ప రాష్ట్రాన్ని ఎటువంటి అభివృద్ధి చేయలేదని పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో జగన్‌కు ఓటు వేస్తే రైతుల పొలాలను కూడా అమ్ముతాడని ఆరోపించారు. కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి బస్తిపాడు నాగరాజుకు,ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్రగౌడ్‌కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని జనసేన పార్టీ ఆలూరు ఇంచార్ ్జ తెర్నేకల్ వెంకప్ప,మండల టిడిపి కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్‌లు ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉచ్చీరప్ప,రామారావు నాయుడు,మల్లయ్య,రాందాస్‌గౌడ్,ఆకుల వీరేష్,మలకన్న,బండ్లయ్య, రాజాసాహెబ్, మల్లికార్జునగౌడ్, వెంకటస్వామిగౌడ్, రాజశేఖర్‌గౌడ్,సర్పంచ్‌లు భాస్కర్,మహేశ్వర్‌రెడ్డి,ఎంపిటిసి తిమ్మప్ప, వెంకటస్వామిగౌడ్, పురుషోత్తంగౌడ్,జనసేన,బిజెపి నాయకులు జగదీష్,వీరేష్,రవి,బడేసాబ్ పాల్గొన్నారు.

# బంగారు భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ

**మద్దికెర,మే 7,ప్రభాతవార్త :** బంగార భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ అని ఏపి ఎమ్మార్పీఎస్ నాయకుడు పారా రాఘవేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబునాయుడు మేనిఫెస్టోలో మహిళలకు వరాల జల్లు ప్రకటించాడన్నారు. మహిళల సంక్షేమానికి టిడిపి పార్టీ కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే చంద్రబాబు సిఎంగా ఉండాలన్నారు. నియోజకవర్గం అభివృద్ధి జరగాలన్నా..ప్రతిఒక్కరికి న్యాయం చేకూరాలన్నా..కెఈ శ్యాంబాబు అభివృద్ధిలో ముందు అడుగులో ఉంటారన్నారు. మద్దికెర మండల కేంద్రాన్ని 99శాతం అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గద్దల నాగరాజు,జగన్నాథ్, సంజీవ,భోజయ్య, రామాంజనమ్మ, లక్ష్మీదేవి,ఎంకమ్మ,ఉలిగప్ప తదితరులు పాల్గొన్నారు.



# ఐటిఐ కళాశాలల్లో ప్రవేశాల కోసం.. 9 నుండి అన్‌లైన్ ధరఖాస్తులు

**బేతంచెర్ల, మే 7, ప్రభాతవార్తః**

పారిశ్రామిక శిక్షణ కేంద్రం ఐటిఐ మొదటి విడత ప్రవేశాల కోసం ఈనెల 9 నుంచి జూన్ 10వ తేది వరకు అన్‌లైన్ ధరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఐటిఐ ప్రిన్సిపాల్ డబ్ల్యు రాజశేఖర్ మంగళవారం తెలిపారు. బేతంచెర్ల ప్రభుత్వ ఐటిఐలో చేరదల్చుకున్న విద్యార్థిని విద్యార్థులు ఐటిఐ.ఏపీ.గవర్నమెంట్.అనే వెబ్‌సైట్‌లో ఈనెల 9 నుంచి జూన్ 10వ తేది వరకు అన్‌లైన్ ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ధరఖాస్తుల వెరిఫికేషన్ మే 10 నుంచి జూన్ 10 సాయంత్రం 5 గంటల వరకు సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని ఆయన తెలిపారు.అనంతరం జూన్ 18 నుంచి 26వ తేది వరుకు డోన్ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని విద్యార్థులకు ఎలాంటి కాల్ లెటర్స్ పంపడం జరగదన్న విషయాన్ని విద్యార్థులు గమనించాలన్నారు.

# కొలిచేవారికి కొంగుబంగారం



**కర్నూలు, మే 7, ప్రభాతవార్త :** విజ్ఞాన సర్వస్వంతో సమ్మిళితం కావాలంటే ఈ వ్యాసం నుండి ఇతర వ్యాసాలకు మరిన్ని లింకులుండాలి. ఈ వ్యాసాన్ని మెరుగు పరచడంలో తోడ్పడండి. వ్యాసంలో ఉన్న పాఠ్యం నుండి, వ్యాస విషయానికి సంబంధించిన అంతర్గత లింకులను చేర్చండి. (మే 2017)ఉరుకుంద ఈరణ్ణస్వామి ఆంధ్రప్రదేశ్ కు చెందిన ప్రసిద్ధ యోగులు. వీరు 1625 – 1685 మధ్య కాలంలో యోగ, భక్తి, వేదాంత, వైద్య, జ్యోతిష, వాస్తు శాస్త్రాల ద్వారా సామాన్య జనానికి సేవలు చేస్తూ సమసమాజ నిర్మాణానికి నడుం బింగించిన ఆధ్యాత్మిక గురువు. ఈరణ్ణ స్వామి శిష్యులు, అనుయాయులు అధికంగా శాంత స్వభావులు. ఈరణ్ణ వేష భాషలు శాంతికి విరక్తికి సంకేతాలు. ఐతే మిమతీయుల దౌర్జన్యాలు మితిమీరినపుడు ఈరణ్ణ తన తన శిష్యులను అనుయాయులను ఆ దుర్జనుల తలపండ్లు తరగడానికి పురికొల్పినాడు. ఆయన ముందుగా యోగి, కుండలినీ సాధనలో అణమాద్యష్టసిద్ధులు గడించాడు. తరువాత విరాగియైనాడు. కర్నూలు సమీపాన ఆదోని సమీపాన గల కౌతాళానికి చేరువగల ఉరుకుంద పొలిమేరలోని రావిచెట్టు నీడ ఆ శైవయోగికి సాధనా కేంద్రం. అదే ఆయన సమాధిస్థలం.



**స్వామి వారి చరిత్ర :** క్రీశ.1610లో కౌతాళం గ్రామంలో హిరణ్యులు అనే స్వామి జన్మించారు. తన 12వ ఏటా ఆవులు మేపడానికి స్వామి ఉరుకుంద ప్రాంతానికి వచ్చాడు. ఆవులు గడ్డి మేస్తున్న సమయంలో హిరణ్యులు రావిచెట్టు కింద మౌనంగా కూర్చుని ఉంటాడు. ఆ సమయంలో ఆ దారిని వెళు తున్న ఒక సిద్ధుడు హిరణ్యుల వద్దకు వచ్చి గురుబోధన చేశారు. దైవధ్యానం చేస్తూ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో గడపమని సిద్ధుడు హిరణ్యులను ఆశీర్వాదించారు. అప్పటినుంచి బాలబ్రహ్మచారిగా స్వామివారు అశ్వద్ధ వృక్షం కింద కూర్చుని ధ్యానం చేస్తూ సమాధి ముద్రలో లక్ష్మీనరసింహస్వామిని కీర్తిస్తూ గడిపేవారు. కాలక్రమంలో హిరణ్యులు తపస్సు చేసిన అశ్వద్ధ వృక్షం కిందనే ఉరుకుంద ఈరన్నస్వామి సన్నిధి ఏర్పాటు చేసి భక్తులు పూజలు చేస్తూ వచ్చారు. 1660లో ఉరుకుంద ఈరన్నస్వామి క్షేత్రం వ్యాప్తి చెందింది. 1768లో భక్తులు స్వామివారికి దేవాలయాన్ని నిర్మించారు. 1995లో ఆలయాన్ని పునర్నిర్మించారు. పునర్నిర్మాణ కార్యక్రమం 10 సంవత్సరాలపాటు సాగింది. నేడు ఉరుకుంద మహామాన్విత క్షేత్రంగా విరాజిల్లుతోంది. స్వామివారి ఆదాయం అంచలంచెలుగా పెరుగుతూ వస్తోంది.

**స్వామివారి మహిమలు :** ఉరుకుంద ఈరన్నస్వామిని కొలవనివారు స్వామికి భక్తులు కొట్టిన కొబ్బరి తినాలంటేనే భయపడుతారు. కొబ్బరి తింటే ఈరన్నస్వామి వదలడని, కొలిచి తీరాల్సిందేనని, అందువల్ల ఆ స్వామిని నిప్పులాంటి దేవుడు అని భక్తులు విశ్వసిస్తారు. ఉరుకుంద ఈరన్నస్వామిని ఒక్క హిందూవులే కాకుండా ముస్లింలు సైతం కొలుస్తారు. ఇక్కడ ముస్లింలు సైతం స్వామివారికి పూజలు చేయడం మనం చూడవచ్చు. శ్రావణమాస ఉత్సవాల్లో ఇతర మతస్థులు కూడా కొబ్బరికాయలు ఇచ్చి పంపుతుంటారు. అందువల్ల స్వామిని మతసామరస్యానికి ప్రతీకగా చెప్పవచ్చు. గతంలో స్వామివారి క్షేత్రంలో భక్తులు నిద్రించడానికి వీలులేకుండా రాళ్ళు వచ్చి పడేవని వృద్ధులు నేటికి చెబుతుంటారు. అందువలన అప్పట్లో ఉదయం పూట స్వామిని దర్శించుకుని చీకటి పడుతుండగానే ఇంటిదారి పట్టేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఉరుకుంద ఈరన్నస్వామిగా పిలువబడుతున్న హిరణ్యులు అశ్వద్ధ వృక్షం కింద కూర్చొని ధ్యానం చేసి లక్ష్మీనరసింహస్వామి అనుగ్రహం పొందినట్లు చారిత్రక ఆధారాలు చెబుతున్నారు. అందుకే భక్తులు నేటికీ స్వామికి ప్రతీకగా నిలిచిన అశ్వద్ధవృక్షానికి పూజలు చేస్తుంటారు. ఈ క్షేత్రంలోని అశ్వద్ధ వృక్షం ఏళ్లనాటిదని చెబుతుంటారు. వందల సంవత్సరాలైన అశ్వద్ధ వృక్షం చెక్కుచెదరకుండా ఉంది. స్వామికి నిర్వహించే శ్రావణమాస ఉత్సవాలకు ఒక ప్రత్యేకం ఉంది. స్వామివారిని కొలిచే లక్షలాది మంది భక్తులు శ్రావణమాసాల్లో ఇండ్లు శుభ్రం చేసుకుని శ్రావణమాస ఉత్సవాలు ముగిసేంత వరకు మాంసాహారాన్ని ముట్టరు. మద్యం సేవించరు. స్వామి పట్ల అంచంచల భక్తి విశ్వాసాలతోనే భక్తులు మాంసం, మద్యానికి ఈ మాసం దూరంగా ఉంటుంటారు. శ్రావణమాస ఉత్సవాల్లోనే గాకుండా ప్రతి సోమ, గురువారాల్లో భక్తులు పెద్దసంఖ్యలో స్వామిని దర్శించుకుంటుంటారు. ఉరుకుంద క్షేత్రంలో భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ప్రతిరోజు నిర్వహిస్తున్నారు. స్వామి దర్శనానికి కర్నూలు జిల్లా నుంచే గాకుండా పొరుగున ఉన్న అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాలతో పాటు కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుంచి సైతం భక్తులు స్వామి దర్శనానికి వస్తుంటారు.



## ఎన్డీయే కూటమి పథకాలతో మహిళలకు న్యాయం



**కొలిమిగుండ్ల, మే 7, ప్రభాతవార్తః** తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో అన్నివర్గాల మహిళలకు న్యాయం జరుగుతుందని బనగానపల్లె టిడిపి అభ్యర్థి బీసీ జనార్ధన్‌రెడ్డి కోడలు బీసీ క్షీరారెడ్డి పేర్కొన్నారు. కొలిమిగుండ్ల మండలం తుమ్మలపెంట గ్రామంలో ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా టిడిపి సూపర్ సిక్స్ పథకాలు అమ్మకు వందనం, అడబిడ్డ నిధి, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాతకు భరోసా తదితర పథకా లపై ప్రజలకు వివరించారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్య క్రమంలో బీసీ మౌర్యనాథ్‌రెడ్డి, బీసీ మాధవిరెడ్డి, మండల టిడిపి అధ్యక్షుల మూలే రామేశ్వర్‌రెడ్డి, కొలిమిగుండ్ల టిడిపి నాయకులు గూడూరు నాగేశ్వర్‌రెడ్డి, గూడూరు మహేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, తుమ మ్మలపెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు, టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం

**కర్నూలు విద్య, మే 7, ప్రభాతవార్తః** కర్నూలు జిల్లా కేంద్ర గ్రంధాలయం నందు వేసవి శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు ఐదు సంవత్సరాల నుండి పది సంవత్సరాల పిల్లలు ఈక్యాంపుకు రావచ్చు. ఈక్యాంపులో బుక్ రీడింగ్ స్టోరి, టెల్లింగ్ ఇంగ్లీషు గ్రామర్, డ్రాయింగ్ మరియు గేమ్స్ ఈజీ మేథడ్ మ్యాథ్స్ మొదలైన తరగతులు నిర్వహించబడుచున్నాయి. అర్హులైన విద్యార్థులు లైబ్రెరీకి రావాల్సిందింగా విజ్ఞప్తి చేశారు.

## టిటిడి అధ్వర్యంలో శిల్పకళపై డిప్లొమో సర్టిఫికెట్ కోర్సులు

### - 10వ తరగతి పాసైన విద్యార్థులకు



**నంద్యాల విద్య, మే 7, ప్రభాతవార్తః** తిరుపతిలో ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం రాష్ట్రంలో ఉన్న 10వ తరగతి పాసైన విద్యార్థులకు అద్భుత అవకాశాన్ని కల్పిస్తున్నట్లు దేవస్థానం నిర్వాహకులు తెలిపారు. 10వ తరగతి పాసైన విద్యార్థిని విద్యార్థులు శిల్పకళ మీద అసక్తి ఉన్న వారి కోసం డిప్లొమో సర్టిఫికెట్ కోర్సులను అందించేందుకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ధరఖాస్తు ప్రక్రియ నేటి జూన్ 17 వరకు ధరఖాస్తు చేసుకోవచ్చున్నారు. టిటిడి అధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర సాంప్రదాయ ఆలయ శిల్ప కళాశాల నిర్వహిస్తుంది. 2024-25 విద్యాసంవత్సరానికి సాంప్రదాయ కళంకారి కళను డిప్లొమో సర్టిఫికెట్ కోర్సులకు అర్హులు. డిప్లొమో కోర్సు వ్యవది నాలుగు సంవత్సరాలు, సర్టిఫికెట్ కోర్సు వ్యవధి రెండు సంవత్సరాలుగా నిర్ణయించారు. కోర్సులకు సంబంధించిన వివరాలను అయా కళాశాల అఫీసు నం.0877 2264637ను సంప్రదించాలని కళాశాల నిర్వాహకులు తెలిపారుల. ఈఅవకాశాన్ని రాష్ట్రంలోని పదవతరగతి పాసైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

## అర్హులైన ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి ; సీఐ



**ఆదోనిటౌన్, మే 7, ప్రభాతవార్త;** అర్హులైన ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని టూటౌన్ సీఐ గోపీ ప్రజలకు సూచించారు. ఈ మేరకు మంగళవారం రాత్రి జిల్లా ఎస్పీ క్రిష్ణకాంత్, డీయస్పీ శివనారాయణస్వామి ఆదేశాల మేరకు చందసా దర్గా వద్ద ఓటర్లకు ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఓటు హక్కు వజ్రాయుధంలాంటిదని ప్రతిఒక్కరూ నచ్చిన నాయకుడికి ఓటు వేయాలని సూచించారు. ఎవరూ భయాందోళన చెందవద్దని, ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే తనదృష్టికి తీసుకురావాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పోలీసుశాఖ గట్టి చర్యలు తీసుకుంటుందన్నారు. నిర్భయంగా ఓటు వేయాలన్నారు. ఎన్నికల నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఓటర్లు పాల్గొన్నారు.

## సొంత నియోజకవర్గంలో ఓటు వేసుకునే అవకాశం కల్పించాలి

### -డిఆర్వోకు ఫ్యాప్టో నాయకుల వినతి



**నంద్యాల విద్య, మే 7, ప్రభాతవార్తః** శిక్షణా కేంద్రాల్లో ఓటు వేయడానికి అవకాశం లేని ఉపాధ్యాయ, ఉద్యోగస్థులకు వారి యొక్క సొంత నియోజకవర్గంలో ఓటు వేసుకునే హక్కును కల్పించాలని జిల్లా రెవిన్యూ అధికారికి పా ్యప్టో నాయకులు కోరారు. మంగళవారం ఫ్యాప్టో జనరల్ సెక్రెటరీ సుబ్బన్న, ఎస్టీయు నాయకులు గోపాలకృష్ణ, మౌలాలి, ఏపీటిఎఫ్-257 జిల్లా ప్రధాన కార్యదర్శి శివయ్య, నగిరి శ్రీనివాసులు,ఎస్సీ, ఎస్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణనాయక్, యూటిఎఫ్‌నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డిలు కలిసి డిఆర్వో పద్మజకు వినతిపత్రం అందించారు. ఈసంరద్భంగా వారు మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల విధుల్లోపాల్గొనే వారికి ఓటు వేసుకునే అవకాశం కల్పించడం శుభపరిణామమే అయితే కొంత మంది ఉద్యోగ, ఉపాధాయుల ఓట్లు అయా శిక్షణా కేంద్రాలకు రాకపోవడంతో ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం లేకుండా పోయిందని పేర్కొన్నారు. ఓట్లు మిస్ అయిన వారికి ఈనెల 10వ తేది వరకు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలన్నారు. అంగవైకల్యం కలిగిన ఉదో ్యగ, ఉపాధ్యాయులకు విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వేసవి కాలం సందర్భంగా కనీస వసతులు తాగునీరు విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లువంటివి ఏర్పాటు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## బంగారు భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ

**మద్దికెర,మే 7,ప్రభాతవార్త :** బంగార భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ అని ఏపి ఎమ్మార్పీఎస్ నాయకుడు పారా రాఘవేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్బంగా సోమవారం ఆయన మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబునాయుడు మేనిఫెస్టోలో మహిళలకు వరాల జల్లు ప్రకటించాడన్నారు. మహిళల సంక్షేమానికి టిడిపి పార్టీ కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే చంద్రబాబు సిఎంగా ఉండాలన్నారు. నియోజకవర్గం అభివృద్ధి జరగాలన్నా..ప్రతిఒక్కరికి న్యాయం చేకూరాలన్నా. .కెఈ శ్యాంబాబు అభివృద్ధిలో ముందు అడుగులో ఉంటారన్నారు. మద్దికెర మండల కేంద్రాన్ని 99శాతం అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గద్దల నాగరాజు, జగన్నాథ్,సంజీవ,భోజయ్య, రామాంజనమ్మ, లక్ష్మీదేవి,ఎంకమ్మ,ఉలిగప్ప తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గ్రంథాలయానికి రావడానికి అలవాటు చేసుకోవాలి - గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ



**పగిడ్యాల, మే 7,ప్రభాతవార్త :** విద్యార్థులు గ్రంథాలయానికి రావడానికి అలవాటు చేసుకోవాలనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో మంగళవారంగ్రంథాలయ అధికా రిణి మద్దమ్మ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిభిరము నిర్వహించారు.ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ విద్యార్థులకు కావలసిన పుస్తకాలు ఉన్నాయనీ, గ్రంథాలయం వచ్చి పుస్తకాలను చదువుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలనీ అన్నారు. శిక్షణాశిభినంలో 20మంది విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థులకు ఇంగ్లీషు గ్రామర్ఒవెల్స్, కాన్స్టెంట్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీషులో మంచి నైపుణ్యం కలిగిన బి.మల్లేశ్వరావుపాల్గొన్నారు.క్యారమ్స్, స్కిప్టింగ్, క్రికెట్, మొదలగు ఆటలలో విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ విద్యార్థులకు బిస్కెట్లు, చాకిలెట్స్ అందజేశారు.

## టిడిపి కార్యకర్త మృతి పార్టీకి తీరనిలోటు

**మాధవరం(మంత్రాలయం),మే 7,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన వగరూరు మత్తయ్య అనే టిడిపి కార్యకర్త మృతి పార్టీకి తీరని లోటని టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి సోదరుడు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.మంగళవారం మృతి చెందిన కార్యకర్త మృతదేహాన్ని పరామర్శించారు.మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యకర్త కుటుంబ సభ్యులను ఓదార్చారు.వీరివెంట టిడిపి నాయకులు ఎల్లారెడ్డి,బిసిసెల్ అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



Format C-1

**Declaration about criminal cases**

(As per the judgment dated 25" September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of2011 (Public Interest Foundation &6)rs. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **V.M.V Krishna Prasad**
S/oV.Laxmaiah Resident of House No: 4/149/49, Teachers Colony, Dhon Town, Nandyal District, Andhra Pradesh.

Name of political party : **Independent**
(Independent candidates should write "Independent" here)

Name of Election : **GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY ANDHRA PRADESH**

Name of Constituency : **141- DHONE ASSEMBLY CONSTIYUENCY**

I, **V.M.V Krishna Prasad** S/o Sri. V.Laxmaiah (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents.

| (a) | (b) | (c) |
|---|---|---|
| **FIR No. with name and address of Police Station concerned** | **Case No. with Name of the Court** | **Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section....... of IPC, etc.)** |
| **FIR No. 86/2017 of Dhone Town P.S** | **CC No: 145/2017 Hon'ble 6th Addl District Judge cum SC/ST Court, Kurnool** | **U/s 323, 506, r/w 34 CPC and Seet 3(1) 10 of SC/ST (POA) ACT** |

**Sd/- V.M.V KRISHNA PRASAD S/o V. LAXMAIAH Teachers Colony, Dhon Town, Nandyal District, 141- DHONE ASSEMBLY CONSTIYUENCY**

## సిబిఎస్‌సి ఫలితాలు విడుదల
### -మరోసారి సత్తా చాటిన బాలికలు



**నంద్యాల విద్య, మే 7, ప్రభాతవార్త:** ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన 10 తరగతి, 12వ తరగతి ఫలితాలను సిబిఎస్‌సి విడుదల చేసింది. ఫలితాల్లో బాలురపై బాలికలు మరోసారి సత్తాచాటారు. రెండు తరగతులకు సంబంధించిన ఉత్తీర్ణతశాతం మెరుగైంది. పదవతరగతి ఉత్తీర్ణతశాతం 99.47 శాతం ఉండగా, 12వ తరగతి ఉత్తీర్ణతశాతం 98.19గా నమోదు అయింది. 10లో బాలురు 99.31 శాతం, బాలికలు 99.65 శాతం పాసయ్యారు. 12వ తరగతిలో బాలురు 95.53 శాతం, బాలికలు 98.92 శాతం ఉత్తీర్ణులు అయ్యారు. చీఫ్ ఎగ్జిక్యూటివ్ సెక్రెటరీ జోసఫ్ ఇమ్మాయేల్ ఫలితాలు వెల్లడించారు. విద్యార్థుల మధ్య అనారోగ్యకర పోటీని నివారించేందుకు ఈఏడాది నుంచి ప్రతిభాపత్రాల మెరిట్ లిస్టుల జారీని నిలిపివేసినట్లు ఆయన తెలిపారు. గత ఏడాది నుంచి సిబిఎస్‌సి ప్రతిభాపత్రాల పంపిణీని అపేసిందన్నారు. వచ్చే ఏడాదికి విద్యార్థుల అడ్మిషన్లను కూడ కొనసాగించేందుకు రంగం సిద్ధం చేసినట్లు ఇమ్మానుయేలు అధికారికంగా తెలిపారు.

## సజావుగా రెండోరోజు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్
### - సబ్ కలెక్టర్/ఎన్నికల అధికారి శివనారాయణశర్మ



**ఆదోని,మే 7,ప్రభాతవార్త :** సజావుగా రెండోరోజు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణ జరిగిందని సబ్ కలెక్టర్/ఎన్నికల అధికారి శివనారాయణశర్మ తెలిపారు. మంగళవారం స్థానిక నెహ్రూ మెమోరియల్ స్కూల్ నందు ఆదోని నియోజకవర్గానికి సంబంధించి రెండోరోజు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణ జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండోరోజు ఆదోని నియోజకవర్గానికి సంబంధించి 727ఓటింగ్ పోలింగ్ నమోదు,ఇతర జిల్లాల నియోజకవర్గాలకు సంబంధించి 60పోస్టల్ బ్యాలెట్ నమోదు అయ్యాయన్నారు. రెండోరోజు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ మొత్తం 787 నమోదైనట్లు ఆయన పేర్కొన్నారు.

## కోలుకోలేక మరో నాలుగు గేదెలు మృతి
### - ఘటకు కారణమైన పొలాన్ని పరిశీలిస్తున్న పశువైద్యాధికారులు
### - మృతిచెందిన గేదెల సంఖ్య 28కి చేరిందన్న వైద్యాధికారులు
### - శాంపిల్స్ సేకరించిన వైద్యాధికారులు



**బేతంచెర్ల, మే 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని యం పెండేకల్‌లో 6వ తేది జొన్నపిలకలు తిని అస్వస్థతకు గురయిన గేదెల్లో మరో నాలుగు గేదెలు మంగళవారం మృతిచెందడంతో మొత్తం మృతిచెందిన గేదెల సంఖ్య 28కి చేరిందని వైద్యాధికారులు తెలిపారు. డివిజన్ డిప్యూటి డైరెక్టరు రమణమూర్తి, కర్నూలు ఏడి రవిబాబు, బేతంచెర్ల ఏడి వసంతలక్ష్మీతో పాటు పశువైద్యసిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మరోమారు అస్వస్థతకు గురయిన గేదెలకు వైద్యం అందుతున్న తీరును పరిశీలించారు. అనంతరం జొన్నపిలకలు ఉన్నటువంటి పొలాన్ని పరిశీలించడం జరిగింది. 6వ తేది 24 గేదెలు మృతిచెందగా అస్వస్థతకు గురయిన వాటిలో మరో నాలుగు గేదెలు చికిత్స పొందుతూ కోలుకోలేక మృతిచెందినట్లు అధికారులు తెలిపారు. అనంతరం రైతుల నుండి గేదెలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. చనిపోయిన గేదెల నుండి ప్రమాదానికి కారణమైన మూలాలను తెలుసుకునేందుకు శాంపిల్స్‌ను సేకరించడం జరిగింది. వారితో పాటు పశువైద్యసిబ్బంది బేనర్జీగౌడ్, పలువురు పశువైద్యసిబ్బంది ఉన్నారు.



## ఈనెల 9 వరకు పోస్టల్ బ్యాలెట్‌లకు అవకాశం



**నంద్యాల విద్య, మే 7, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతిఒక్కరికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశాన్ని ఈనెల 9వ తేది వరకు పొడిగిస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా మంగళవారం ప్రత్యేక ఉత్తర్వులు జారీచేశారు. ఉద్యోగులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. విఐపిలకు కొందరు పోలీస్‌సిబ్బంది బందోబస్తుగా వెళ్లారని వారికి కూడ ఓటు వేసే అవకాశం కల్పిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5.50 లక్షల మంది పోస్టల్ బ్యాలెట్‌లకు ధరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఉపాధ్యాయులు ఏమాత్రం వెనుకంజ వేయకుండా అత్యంత పట్టుదలతో ఓటింగ్‌లో పాల్గొనడం విశేషం. కొంతమంది ఉద్యోగులు ప్రలోభాలకు గురయినట్లు కమిషన్‌కు ఫిర్యాదులందాయని వాటిపై విచారణ జరుపుతామన్నారు. నంద్యాల జిల్లాలో పోస్టల్ బ్యాలెట్‌ల వ్యవహారం కొంత గందరగోళానికి గురయింది. కాల్‌డేటా రికార్డు బ్యాంకు అకౌంట్ అధారంగా ప్రలోభాలకు గురైన వారిపై చర్యలు తీసుకుంటామని ముఖేష్‌కుమార్ మీనా హెచ్చరించారు. బిల్లలాపురంలో పనిచేస్తు రామిరెడ్డి అనే ఉపాధ్యాయునికి సొంత ఊరు గడివేముల మండలం బుజునూరు అతని ఓటు అక్కడే ఉంది. ధరఖాస్తు చేసుకున్నది కూడ పాణ్యం నియోజకవర్గానికే 12-బి ఫాం ధరఖాస్తు చేసుకున్నారు. కానీ ఆయనకు నంద్యాల నియోజకవర్గానికి చెందిన బ్యాలెట్ పేపర్‌ను అధికారులు ఇచ్చారు. దీనిపై వాధించినప్పటికి అధికారులు స్పందించకపోవడంతో నంద్యాల నియోజకవర్గంలో ఓటు వేయడం గమనార్హం. ఇలాంటి సంఘటనలు నంద్యాల జిల్లాలో చాలచోట్ల జరిగాయి. దీనిపై ఆర్‌ఓలు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 9వ తేది వరకు పోస్టల్ బ్యాలెట్ గడువు పొడిగించడంతో నంద్యాల, ఉమ్మడి కర్నూలు జిల్లాలో 45,375 ఓట్లు ఉండగా ఇప్పటి వరకు 23,765 ఓట్లు పోల్ అయ్యాయి. ఇక మిగిలిన ఓట్లను బుధ, గురువారాల్లో వేసేందుకు సిద్దపడుతున్నారు. ఓటింగ్‌లో నూరుశాతం మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొనడంతో ఈ ఫలితాలు ఎలా ఉంటాయోనని పేర్కొంటున్నారు.

### పేదవాడి భవిష్యత్తు బాగుండాలంటే రాష్ట్రంలో
# వైసిపి అధికారంలోకి రావాలి..!

- చంద్రబాబుకు ఓటమి భయం పట్టింది..
- అలవాటైన మోసగాడు బాబు..
- మండలంలో ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షికి బ్రహ్మరథం పట్టిన ప్రజలు



**హొళగుంద,మే 7,ప్రభాతవార్త :** పేదవాడి భవిష్యత్తు బాగుండాలంటే రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి రావాలని ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి,శశికళ కృష్ణమోహన్‌లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నెరణికి,హెబ్బటం,వందవాగిలి,గజ్జహళ్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండే ఎండలను సైతం లెక్కచేయకుండ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల ప్రజలు ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షికి బ్రహ్మరథం పట్టారు. నెరణికి గ్రామస్తులు,నాయకులు విరుపాక్షికి పూలమాలతో సన్మానించారు. హెబ్బటం గ్రామంలో క్రేన్ ద్వారా గజమాలతో సన్మానించారు. వందవాగిలి,గజ్జహళ్లి గ్రామాల్లో కూడా నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో విరుపాక్షి మాట్లాడుతూ 2014ఎన్నికల్లో జనసేన బిజెపితో జతకట్టి దొంగ హామీలిచ్చి ప్రజలను వంచించిన నాయకుడు చంద్రబాబునాయుడు అన్నారు. అదే కూటమితో 2024లో జతకట్టి సూపర్ సిక్స్,సూపర్ సెవెన్,సూపర్ టెన్ అంటూ నమ్మబలుకుతున్నారన్నారు. చంద్రబాబు చెప్పే సూపర్ సిక్స్,సూపర్ సెవెన్,సూపర్ టెన్‌లకు ఎంత ఖర్చు అవుతుందంటే ఏటా రూ.1.50లక్షల కోట్లు ఇవ్వాలన్నారు. అసలు ఇది సాధ్యమవుతుందా..అని ప్రశ్నించారు. మళ్లీ అదే కూటమి..అదే సంతకం.అవే మోసాలకు పాల్పడుతున్నారని ఈ మోసాలకు పాల్పడితే ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని చంద్రబాబుపై మండిపడ్డారు. రాజకీయ నాయకుడు ఎలా ఉండాలంటే మాట ఇస్తే ఆ మాట మీద నిలవాలన్నారు. రాష్ట్రంలో మాట మీద నిలబడడం ఒక్క జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడుకు ఓటమి భయం పట్టుకుందని దీంతో జగనన్నపై కక్ష్య పెంచుకున్నారన్నారు. ఇంటి వద్దకే సంక్షేమాలు ఇస్తున్న వాలంటరీ వ్యవస్థపై నిమ్మగడ్డతో ఈసికి లేఖ రాయించి ఇంటికి వచ్చి పింఛన్లు ఇచ్చే వాలంటరీల సేవలను అడ్డుకున్నారన్నారు. అవ్వ,తాత,వితంతువు,వికలంగులు బ్యాంకు ముందు మండే ఎండల్లో క్యూలైన్‌లో నిల్చోవాలంటే ఎంత కష్టమవుతుందో చంద్రబాబుకు తెలియదన్నారు. జగనన్న ప్రభుత్వం మహిళలకు అండగా మహిళా సాధికారత,వైఎస్సార్ చేయూత,వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ ఈబిసి నేస్తం పథకాల ద్వారా ప్రజలకు అందాల్సిన డబ్బు చంద్రబాబు అందకుండ చేశారన్నారు. అక్కచెల్లెమ్మల ఉసురు పోసుకుని చంద్రబాబు ఘోర ఓటమి పాలవుతారన్నారు. చంద్రబాబు వ్యవసాయాన్ని దండగ చేస్తే అదే జగనన్న వ్యవసాయాన్ని లాభసాగిటా చేసి రైతన్నను ఆర్థిక పరపుష్టుడిగా చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఏ సీజన్‌లో పంట నష్టం జరిగితే ఆ సీజన్‌లో రైతన్నకు సకాలంలో పంట నష్టం ఇస్తున్నారన్నారు. చంద్రబాబు చేసిన పరిస్థితికి రైతన్నకు ఇన్‌పుట్ సబ్సీడీ అందించలేని పరిస్థితిలో రాష్ట్రం ఉందన్నారు. గత 58నెలలో పాలన విద్యార్థులకు విద్యాదీవెన అందిస్తూ అండగా నిలిచారన్నారు. అయితే విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయాలని వ్యవస్థలను మెసేజ్ చేసి విద్యాదీవెన పథకాన్ని ఆపించేసినదుర్మార్గుడు చంద్రబాబునాయుడు అన్నారు. పేద భవిఇష్యత్తుతో ఆదుకోవడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. విద్యాదీవెన,వైఎస్సార్ చేయూత,వైఎస్సార్ ఆసరా,వైఎస్సార్ ఈబిసిల నేస్తం,ఇన్‌పుట్ సబ్సీడీ ప్రజలకు అందకుండ ఈసికి ఫిర్యాదు చేసి పేదప్రజల ఉసురుపోసుకుంటున్నారన్నారు. కావున ప్రతిఒక్కరు ఈ నెల 13న ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓట్లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ షఫీవుల్లా,ఎంపిపి తనయుడు ఈసా,సర్పంచ్ తనయుడు పంపాపతి,జొండే సిద్దయ్య,కాకి పక్కీరప్ప,ఉప సర్పంచ్ భర్త దొడ్డబసప్ప,జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ బావ శేషప్ప,రాఘవేంద్ర రెడ్డి,వైస్ ఎంపిపి తనయుడు కెంచప్ప,హనుమప్ప,రహంతుల్లా,తాహెర్,భాషా, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశైలం నియోజకవర్గంలో ప్రచార హోరులో ప్రభంజనం


: తెలుగుదేశం పార్టీని గెలిపించుకునేందుకు నాయకులు, కార్యకర్తలు
: టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డిని ఎంఎల్ఏగా చూడడమే లక్ష్యం
: నియోజకవర్గంలో విస్తృతంగా కొనసాగుతున్న టిడిపి ప్రచారాలు
: అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు టిడిపి ప్రచార జోష్
: నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదమే మళ్లీ నన్ను గెలిపిస్తాయి



**ఆత్మకూరు మే7,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గంలో టిడిపి పార్టీని ఆదరించేందుకు ప్రజలు ప్రభంజనంగా తరలి వచ్చి ప్రచార హోరులో జోరుగా కొనసాగిస్తున్నారు. టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డిని ఎంఎల్ఏగా చూడడమే లక్ష్యమంటూ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ అభిమానులు వందల సంఖ్యలో తరలి వచ్చి ప్రచార జోరు కొనసాగిస్తున్నారు. ఉరురా టిడిపి జెండాలతో ప్రచారాలను చేస్తున్నారు. నియోజకవర్గంలోని మహనంది, బండిఆత్మకూరు, వెలుగోడు, ఆత్మకూరు, శ్రీశైలం, సున్నిపెంట మండలాల పరిధిలో ప్రచార హోరులో జోష్ నింపారు. ఈసారి జరగబోయో సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు నాయకులు, కార్యకర్తలు మరో అడుగు ముందుకు వేశారని చెప్పవచ్చు. ప్రజలు ఆశీర్వదిస్తే మళ్లీ ఎంఎల్ఏగా గెలుపొంది నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచే విదంగా ఉంటామని తెలిపారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. నియోజకర్గంలో ఎటూ చూసిన పూలవర్షంతో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డిని పెద్దఎత్తున్న గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆహ్వానం పలుకుతున్నారు. మరో మారు శ్రీశైలం నియోజకవర్గంలో చరిత్రను తిరగ వ్రాసేందుకు టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి రాజకీయాలను కొనసాగించే విదంగా ప్రజలో ఆదరాభిమానాలతో ముందుకు వెళ్తున్నారు. బుడ్డా గెలుపు కోసం పాటుపడుతున్న మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి తన అనుచర వర్గాని అందరిని చైతన్యం చేస్తూ పార్టీలో చేరికలు కొనసాగిస్తున్నారు. మహిళలో ఉత్సహం నింపేందుకు అందరిని చైతన్యం చేస్తూ భర్త గెలుపు కోసం బుడ్డా శైలజమ్మ మరో మారు ప్రచార జోరును కొనసాగించారు. ఇదే తరహాలో టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి ఎంఎల్ఏ గెలుపు కోసం ఆయన కూతూరు మేఘన ఆత్మకూరు పట్టణంలో విస్తృతంగా ప్రచారంను కొనసాగిస్తు ప్రజల ఆదరభిమానాలు కొనసాగించే విదంగా టిడిపి ప్రచారంను కొనసాగిస్తున్నారు.

## ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించిన ఘనత సిఎం జగన్‌దే..!

:- సంక్షేమ పథకాలకు ఆకర్షితులై 300కుటుంబాలు వైసిపిలో చేరిక..
:- జయరాం ఇండిపెండెంట్‌గానైనా పోటీ చేయల్సింది..
:- ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి



**హొళగుంద,మే 7,ప్రభాతవార్త :** ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనని ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన హొళగుందలో స్థానిక బస్టాండ్ వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి వచ్చిన విరుపాక్షికి వైకాపా నాయకులు,కార్యకర్తలు గజమాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు 14ఏళ్ల కాలంలో చేయలేని అభివృద్ధి జగనన్న ఐదేళ్లలో చేసి చూపించారన్నారు. చంద్రబాబు హయాంలో గ్రామాల్లో ఎక్కడ చూసినా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ భగీరథుడని ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించారన్నారు. వైసిపి పాలనలో విద్య,వైద్యం,వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలల రూపురేకలు మార్చిన ఘనత సిఎం జగన్‌దేనన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ముద్దుబిడ్డ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే ఏ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో ప్రవేశపెట్టారన్నారు. చంద్రబాబునాయుడు కూటమితో జతకట్టి ముస్లిం మైనార్టీలకు ఉన్న 4శాతం రిజర్వేషన్‌ను కూడా రద్దు చేస్తామని చెబుతున్నారన్నారు. సిఎం జగన్ అధికారంలోకి రాగానే 4శాతం ఉన్న రిజర్వేషన్‌ను 6శాతానికి పెంచి మైనార్టీలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం సిఎం జగన్ నైజం అన్నారు. మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం ఆలూరు నియోజకవర్గంలో మంత్రిగా ఉన్నప్పుడు ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. తాగునీరు,సిసిరోడ్లు కూడా వేయలేదన్నారు. ఆలూరు నియోజకవర్గంలో మాజీ మంత్రి జయరాంకు పలుకుబడి ఉంటే వైసిపి పార్టీలో టికెట్ రాకపోతే ఇండిపెండెంట్‌గా నిలబడి ఉంటే తన సత్తా..నా సత్తా..ఏంటో తెలిసేదన్నారు. హొళగుంద మండల ప్రజలు వైసిపి అత్యధిక మెజార్టీ ఇచ్చారని రానున్న ఎన్నికల్లో అదేమాదిరిగా మంచి మెజార్టీ ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపి అభ్యర్థులను గెలిపించాలన్నారు. కర్నూలు ఎంపి అభ్యర్థి బివై రామయ్య,ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మండలంలో దాదాపు 300కుటుంబాలు వైసిపిలో చేరినట్లు తెలిపారు. వీరికి పార్టీ కండువాలు వేసి పార్టీకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ సురేంద్రరెడ్డి,కోట్ల హరిచక్రపాణిరెడ్డి,శశికళ కృష్ణమోహన్ దంపతులు,హెబ్బటం సవారి,రాఘవేంద్రరెడ్డి,పెద్దగోనెహాల్ వెంకటరెడ్డి,గోపాల్‌రెడ్డి,వెంకటరామిరెడ్డి, ఎంపిపి తనయుడు ఈసా,మండల కన్వీనర్ షఫీవుల్లా,సర్పంచ్ తనయుడు పంపాపతి,ఎస్‌కె గిరి,విరుపాక్షి సోదరుడు శ్రీరాములు,మార్లమడికి చంద్ర,సిద్దట్టి,యువ నాయకులు దర్గప్ప,రహంతుల్లా,షేక్షావలి,నూరుల్లా,సలాం,ప్రేమ్‌వర్ధన్‌రెడ్డి,స్కూల్ ఛైర్మన్ జొండే సిద్దయ్య,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వనరులున్నా సద్వినియోగం చేసుకోలేకపోయారు ..
### : తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్య



**నందికొట్కూరుటౌన్, మే 7, ప్రభాతవార్త :** నందికొట్కూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు వనరులు ఉన్నా వైసీపీ నాయకులు సద్వినియోగం చేసుకోలేకపోయారని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్య అన్నారు. పట్టణంలోని పలు వార్డులలో జయసూర్య సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వ హయాంలో నందికొట్కూరులో ఏ ఒక్క అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. పట్టణంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు సుమారు వంద కోట్ల రూపాయలకు పైగా నిధులు మంజూరు అయినా ఆ పనులు పూర్తి చేయలేకపోయారన్నారు. పైపులైన్ పనులు చేయకుండానే నీటి ట్యాంకుల నిర్మాణాలు చేపట్టారన్నారు. అవి కూడా పూర్తి చేయలేకపోయారన్నారు. నియోజకవర్గం చుట్టూ నీటి వనరులు ఉన్నా స్థానిక రైతాంగం కోసం ఏ ఒక్క సాగునీటి ప్రాజెక్టులు కానీ, కాలువలు గానీ నిర్మాణం చేపట్టలేదన్నారు. గత ఎన్నికల్లో మిడుతూరు మండలానికి ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేస్తామని చెప్పి పబ్బం గడుపుకుని ఇంత వరకు ఆ పథకం ఊసే ఎత్తలేదన్నారు. ఈ మారు వైసీపీ నాయకులు చెప్పే మాటలు ఎవరూ నమ్మరన్నారు. తంగెడంచ సీడ్ ఫారంను గాలికి వదిలేశారన్నారు. జైన్ ఇరిగేషన్‌కు కనీస సౌకర్యాలు కల్పించలేదన్నారు. వైసీపీ నాయకులు చెప్పే సంక్షేమం ఆ పార్టీ నాయకులకే పరిమితం అయిందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. తెదేపా హయాంలోనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు భాస్కరరెడ్డి, లాయర్ జాకీర్, రబ్బాని, శ్రీకాంత్, భరత్‌రెడ్డి, కాటెపోగు సురేష్, శాంతరాజు, అయ్యరాజు, జయ్యన్న, కలాకర్, బొల్లెదుల రాజు, నిమ్మకాయల మోహన్, రాజు, వంశీ, ప్రేమ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి ప్రతిఒక్కరు అనుసరించాలి
### :- ఎస్‌డిపిఓ శివనారాయణస్వామి



**ఆదోని,మే 7,ప్రభాతవార్త :** ఎన్నికల నియమావళి ప్రతిఒక్కరు తప్పనిసరిగా అనుసరించాలని ఎస్‌డిపిఓ శివనారాయణస్వామి ఓటర్లకు సూచించారు. మంగళవారం పట్టణంలోని టుటౌన్ పోలీస స్టేషన్ పరిధిలోని చందాసాహెబ్ దర్గా వద్ద ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎలక్షన్ కమీషన్ జారీ చేసిన ఎన్నికల ప్రవర్తన నియమావళి గురించి ప్రజలకు తెలియజేశామన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఏవైన చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ప్రజలందరికి తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టుటౌన్ సిబ్బంది పాల్గొన్నారు.